# పుస్తకం*

శ్రీ వేలూరి శివరామశాస్త్రి

పుస్తకం గురువునూ, స్నేహితుడునూ, ప్రియురాలునూన్నా. ఒక శాస్త్రగ్రంథం తీసుకోండి, అది చేతిలో ఉన్నంతసేపూ గురువు మన యెదుట ఉన్నట్టే ఉంటుంది. ఏదో కావ్యమూ, నాటకమూ తీసుకోండి; స్నేహితుడిలాగానూ, ప్రియురాలిలాగానూ, లేక ఇంకో ఆత్మలాగానూ, ఛాయలాగానూ కూడా కూడా వస్తూంటుంది.

పూర్వకాలంలో తాటాకులమీదా భూర్జపత్రాలమీదా గంటాలతో వ్రాసేవారు. ఆ యాకులు తేలిక కాకుండాను చాలకాలం మనేవిగానూ ఉండేటట్లు కొలతలు కట్టి కోసి బహు ఓర్పుతో మంత్రాలు వాట్లమీద ఒలకపోసి, పుస్తకానికి రెండు పక్కలా అట్టలకింద బల్లలు కట్టి ఆకాశవిధి చేసేవారు. పిల్లవానిమీదకంటె ఎక్కువ వాత్సల్యంతో దింపి చదువుకొని శత్రువును కట్టినట్టు కట్టిపెట్టి మళ్లా డోలోత్సవం చేస్తూండేవారు. ఈలా ఒక్కొక్క గ్రంథం వ్రాయడానికి కొన్ని యేండ్లు పట్టేది.

భారతం వ్యాసుడు చెప్పాడు, గణపతి వ్రాశాడు. "ఏమి చెప్పెదుం గురునాథా!" అనే ఇతిహాసంవల్ల తిక్కన్న చెప్పాడు, కుమ్మర గురునాథుడు వ్రాశాడు అనిన్నీ వింటాం. గంటంతో వ్రాసేవానికి చురుకైనకపి అక్షరా లందించకుంటే మనుష్య ప్రజ్ఞ కతికమో కాదో తెలుసుకోవడాని కవకాశం లేకుండాపోయింది. ఈలా వ్రాయబడే గ్రంథాలు కొన్ని శరీరాల్లో అతికాయులను మహాకాయులను దాటిపోయేవి.

మన దేశంలో త్రికాలజ్ఞులు, మహర్షులూ ఎంతమంది వున్నా అచ్చు కనిపెట్టారు కారు. తెలిసే కనిపెట్టలేదని దేశభక్తులూ దైవభక్తులూ కొందరు చెపుతూంటారు. ఎందుచేతనంటే, అవసరంలేని పుస్తకాలూ, ఈ పుస్తకాల కింత ప్రచారమూ అక్కర లేదు. కాబట్టి అచ్చుమరలతో ఏమి ప్రయోజనం? ఇంతే కాక పుస్తకం ఎవడుపడితే వాడు చదువగూడదు.

ఈ కలికాలంలో పుస్తకాలు ముందు అంగుష్ఠమాత్ర ప్రమాణంలోకి దిగేయి. ఇవి చాలా చాలా సుకుమారాలూ సుందరాలూ. "పుస్తకం హస్తభూషణం" అనే మాట వాచ్యంగా వీటికి చెలామణీ అవుతుంది. కాని వీట్ల ఆయుర్దాయం దరిదాపుమీద చాలా తక్కువ. ప్రాచీనకాలంలో ఇంత కష్టపడి వ్రాసుకున్న గ్రంథాలను కూడా దుర్వినియోగం చేసేవారున్నారనేందుకు ఈ కిందకథ ఒక మంచి ఉదాహరణం:— వ్యాకరణశాస్త్రం ఆరంభించిన

* ఆల్ ఇండియా రేడియో ఉపన్యాసము. వారి అనుమతితో.

కుర్రవా డొకడు "నాన్నా! నాన్నా! కయ్యటం వ్రాయించిపెట్టు" అని తండ్రిని వేడించటం మొదలుపెట్టాట్ట. "అఆ ఇఈ" మొదలుపెట్టావో లేవో అప్పుడే నీకు కయ్యటం ఎందుకురా? అని తండ్రి గదమాయించాడు. అంతటితో కొడుకు సత్యాగ్రహాలలో ప్రధానభాగమయిన నిరశనవ్రతమే కాకుండా నిర్నిద్రవ్రతమూ, అహింసాపూర్ణంగా అన్యోపాలంభనమూ, సర్వాంగీణంగా రోదనమూ అవలంబించుకున్నాడు.

ఏ దేమో చదివేట్టున్నా డనుకొని తండ్రి చాలాధనం వ్యయపరచి కయ్యటం వ్రాయించి కొడుకిచ్చాడు.

కయ్యటం అనేది ఒక వ్యాకరణగ్రంథం. అది ఒక మనిషి మోతకు కొంచెం ఎక్కువ. కొడుకు ఆ గ్రంథం ఎగాదిగా చూచి చాలా సంతోషించి "నాన్నా, నాన్నా! నాకో గది కావాలి" అని అన్నాడు. కొడుకు నిర్విఘ్నంగా చదువుకుంటా డని తండ్రి ఒక గది ఖాళీ చేసి యిచ్చాడు. ఆ కుర్రవాడు ఆ కయ్యటంతో ఆ చదువుగదిలో ప్రవేశించి తలుపులు మూసుకున్నాడు. వాడు తెగ చదువుతున్నా డని ఇంటిల్లిపాదీ అనుకుంటున్నారు. ఇల్లా చాలాకాలం గడిచిపోయింది.

కుర్రా డిల్లా తెగచదివితే పిచ్చెక్కిపోతుం దని తండ్రి తలుపు తియ్యమని నడుమనడుమ పిలుస్తూండేవాడు. కాని కుఱ్ఱాడు ఏకటాకీమీద వుండి సమాధానం ఇచ్చేవాడు కాదు. తండ్రి ఒకనాడు పిలిచి పిలిచి విసుకెత్తి ఏమిటో ఈ వ్యవహారం చూదా మని ఉక కెత్తాడు. శేషశాయిలా వుంది కొడుకు వ్యవహారం! కయ్యటం కొంత కాళ్లకిందా కొంత తలకిందా వేసుకొని కొడుకు సుఖనిద్రలో ఉన్నాడు. 'కయ్యటం మొదలెయ్యగానే కంటినిండా నిద్ర' అనే సామెత ఆనాటినుంచి వ్యవహారంలోకి వచ్చింది. పరుల గ్రంథాలనుకూడా ఈలా దుర్వ్యవహారం చేసేవా రుండేవారు.

"పుస్తకం వనితా విత్తం పరహస్తగతం గతం,
అథవా పునరాయాతి జీర్ణం భ్రష్టాచ ఖండశః"

అనే సూక్తి పుట్టింది. పుస్తకమూ ఆడదీ డబ్బూ ఈ మూడూ పరుల చేతుల లోకి పోతే ఇహ పోయినట్టేట! ఒకవేళ వస్తేగిస్తే పుస్తకం తుక్కుతుక్కై వస్తుందట. ఆడది వస్తే భ్రష్టురాలై వస్తుందట. డబ్బు వస్తే అప్పుడో కాస్తా, అప్పుడో కాస్తాగా వస్తుందట. ఈ శ్లోకంలో ఉదాహరింపబడ్డ పుస్తకం అచ్చుపుస్తకం గాదు; తాటాకుల పుస్తకం. దాన్ని తుక్కుతుక్కుగా చేయగల మహాత్ములా కాలంలో ఉండేవారన్న మాట.

ఆడంగులు కొందరు ఈ కాలంలోని పుస్తకాల కాకితాలు కొన్ని చింపి పొయ్యిలో పెట్టుకుంటూంటే మగవాళ్లు కొన్ని కాగితాలు చింపి మందు పొట్లాలు వగైరాకు ఉపయోగిస్తున్నారు. కొందరు మగవాళ్లు కొన్ని పొడుగుపాటి పుస్తకాలను బంతులు కొట్టడానికి bat లుగా ఉపయోగిస్తారు. కొంద రాడవాళ్లు పుస్తకాలలోని గనక బొమ్మ లుంటే వాట్లను విరిచి వాళ్ల పిల్లల యేమ్మ పోగొడ్తారు. కొందరు ఇంకోళ్ల పుస్తకాల లోని బొమ్మలు చింపి దాచుకొని ఏ తొందరలోనో వాపస్ చేస్తే

దాటుకుపోతారు. కొందరీ పుస్తకాలను తలదిండ్లుగానూ కుర్చీలలో మెత్తగానూ వాడు కుంటారు. పూర్వకాలంలో ఆడవాళ్లు వాకిట ఉన్నప్పుడు మోచెయ్యో లేక గడ్డి దిండో తలకింద పెట్టుకునేవారు. నేటి పూర్వాచారంవారు పేపర్లు కొన్ని కట్టకట్టి దిండుగా వాడి పేపనేళ్లు చల్లి వాటిని కలుపు కుంటున్నారు. నవీనాచారంవారు పుస్త కాలను నిరాఘాటంగా దిండ్లు చేసేసుకుం టున్నారు.

పూర్వకాలంలోకూడా తాటాకు పుస్త కాలు మడే! ఈకాలపు పుస్తకాలు మరిలలో మెదగడంవల్లా అడ్డమైనవాళ్లా దారాలతో కుట్టడంవల్లా మడికావు. అందుకని కొందరు తాటాకుల పుస్తకం మాత్రమే పెట్టి సరస్వతి పూజ చేసుకుంటారు. కోర్టులు పుస్తకాన్ని ప్రమాణంకింద ఉపయోగించి సర్వకాల సర్వావస్థలలోనూ అచ్చుపుస్తకం మడి అని 'లా' చేసేసినయి. అది నెత్తిమీద పెట్టుకునే సరికే అసత్యాలన్నీ సత్యాలకింద మారి పోతయి.

ఇప్పుడు మగవాళ్లకంటె ఆడవాళ్లకే పుస్తకాలెక్కువ ఉపయోగిస్తున్నట్టు చూస్తాం. హస్తభూషణమైన పుస్తకం ఈకాలంలో ఆడవాళ్లకు "పాకశాసనం."

ఆడవాళ్లకు మగవాళ్లదగ్గర్లా చదు వుకని వేరే తీరిక ఉండదు. వాళ్లు మడికట్టు కొని గిన్నె పొయిమీద పడేసి ఎడ్రాడి చేతో పుస్తకం చేతుల్లో పడేయించుకుం టారు. వాళ్ల చేతులు నడుమ నడుమ నిప్పూ నీరూ మొదలయిన భూతాలతోటీ నేయి నూనె మొదలయిన స్నేహద్రవ్యాలతోటీ ఉప్పూకారం మొదలయిన షడ్రసాలతోటీ మెదుగుతూ ఉండవలసినందువల్ల వాట్ల గుణా గుణాలన్నీ ఎప్పటికప్పుడు పుస్తకాలకూడా సంక్రమిస్తయి. పొయ్యి ఊదవలిసి వస్తే విసినికర్రై రెక్కలు తెరుచుకుంటుంది. పిల్లి లేడిస్తే శిత్తంగా మారుతుంది. వల్లా ఆ పిల్లాళ్ల కన్నీళ్లు తుడవడానికి చేరమూ లవు తుంది. ఇంతలో మగడు వచ్చి "ఈ పాడు చదువులతోటి వంటంతా మంటవుతుంది" అని ఉరిమితే పాపం అలుగ్గు దైపోతుంది.

కొందరాజవాళ్లే మగవాళ్ల అధికా రానికి జంకి పడుకునేటప్పుడుమాత్రం పుస్త కాలు విప్పుతారు. కొంచెం సేట్లోనే నిద్రాదేవి వచ్చి యీ సరస్వతీదేవిని ఓడిం చేస్తుంది. అసహజంగా పుస్తకమూ తెరుచు కున్నపాళంగా అప్పచ్చి అయిపోతుంది. కాని కొందరు జాగ్రత్తగా తలకిందకి తోసే సుకుంటారు. పుస్తకాలలో చదువు వారి తలలోకి ఎక్కదు కాని వారి తలల్లోని వారి పరిమళమూనో కొబ్బరిమానో సరస్వతి కూడా రాసుకుంటుంది.

కొందరు చదువుకున్నంతసేపూ చదువు కొని పుస్తకాలను కిటికిందే మీద మూత లుగా ఉపయోగం చేస్తారు. ఒకానొకప్పుడు ఈ సరస్వతి కిళ్లు తాగి ఉక్కిరిబిక్కిరై మూల్గుతుంది. ఒకానొకప్పుడు బిందెలో జాక్రీడ చేయటంకూడా కద్దు. అనుకోని పెద్దమనుష్యులెవళ్లో హఠాత్తుగా రావడం వల్ల పుస్తకాలు అజ్ఞాతవాసం చేసి ఏ మారుమూలో చుక్క తెగినట్టు పడి విమానమంత చప్పుడుతో అట్టలు పెరిగి, కోణాలు చితికి, దరిదేశాలలో [illegible]

మట్టిముద్ద అయిపోతాయి. ప్రాచీనాచార పరాయణులకు గ్రంథాలమీద భక్తి ఎక్కువ. వాళ్లేదైనా అపూర్వమైన గ్రంథం తీసుకుంటే వాళ్లిదగ్గిరనుంచి మరి రాదు. వాటికి గ్రంథకర్తా గ్రంథమూ ఒక్కటే. మాతో మహాభాష్యం చదవేవా రొకరుండేవారు. నడక ప్రయాణం చేస్తూవున్నప్పుడు ఆయన మహాభాష్యాన్ని నెత్తిమీదనుంచి దింపేవారు కారు. ఆయ నేదైనా చిన్నపని చేయవలసివస్తే దాన్ని నేలమీద పెట్టక ఇంకోరి నెత్తిమీద పెట్టేవారు. పతంజలి తరువాత పతంజలిఅంతవాడు నాగేశభట్టు ; శబ్దేందుశేఖరః పుత్రో మంజూషా మమ పుత్రికా' అన్నాడు. పుస్తకాలు ఈలాటి పూజాపురస్కారాలూ, అత్యాచారాలూ ఎన్నో అనుభవిస్తున్నాయి. లోకులు కొన్నికొన్ని వస్తువులు పుచ్చుకోవడమూ, తిరిగీ ఇచ్చివేయడమూ మామూలు. పారలూ, గునపాలూ మొదలయిన వ్యవసాయపు పనిముట్లూ చేటలూ, జల్లెడలూ మొదలైన గృహావస్తువులూ అందరూ తెచ్చుకోవడమూ, మళ్లా యిచ్చివేయడమూ కద్దు. ఈ యిచ్చిపుచ్చుకోవడాలు. లేకపోతే లోకవ్యవహారం స్తంభించిపోతుంది.

ధనధాన్యాలు కాలం జరిగినకొద్దీ వడ్డీలచేతా, నాములచేతా పెరిగి పెరిగి తిరిగీ యివ్వబోయే సరికి ఇబ్బడి ముబ్బడి అయి పోతయ్. పుస్తకంమాత్రం ఆసామీ చేతులోకి వెళ్లే యోగం ఉంటే చిక్కి సెల్లై మాసి నలి పోతూంది.

తీసుకున్న వస్తువను ఇద్దామని లోలోపల అనుకున్నా ఇవ్వడం మరిచిపోయే వాళ్లు పూర్వజన్మలో గాని, యీ జన్మలో గాని దొంగతనానికి అలవాటుపడ్డవాళ్లని సైకో ఎనలిస్టులు చెబుతారు. ఇది పుస్తకాలతో మనకున్న బాహ్య పరిచయం!

